విద్యార్థులకు యూనిఫాంలు అందజేత

యూనిఫాంలను పంపిణీ చేస్తున్న జడ్పీ సీఈవో

ఇల్లెందు రూరల్, జూన్ 29: మండలంలోని సుభాష్‌నగర్ గ్రామ పంచాయతీలో స్కూల్ గార్డెన్‌లను జడ్పీ సీఈవో చంద్రశేఖర్ శనివారం సందర్శించి యూనిఫాంలను అందజేశారు. 'మన ఊరు – మన బడి' నిర్మాణ పనులను పర్యవేక్షించారు. పదో తరగతి విద్యార్థులను పరిచయం చేసుకున్నారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయంలో సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ధన్‌సింగ్, చిరంజీవి, రాంబాబు, శంకర్, దుర్గారావు, రజనీకాంత్ పాల్గొన్నారు.

ప్రతీది రిజిస్టర్‌లో నమోదు చేయాలి

స్టాక్, రిజిస్టర్లను తనిఖీ చేస్తున్న అధికారులు

పాల్వంచ, జూన్ 29 : గిరిజనుల నుంచి సేకరించే అటవీ ఉత్పత్తులు, ఆశ్రమ పాఠశాలలు, వసతి గృహాలకు సరఫరా చేసే సామగ్రికి సంబంధించిన ప్రతీది రిజిస్టర్‌లో నమోదు చేయాలని భద్రాచలం ఐటీడీఏ పీవో రాహుల్ ఆదేశించారు. శనివారం పాల్వంచలోని జీసీసీ గోడౌన్, కార్యాలయంలోని రికార్డులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సీజన్ల వారీగా అడవుల్లో దొరికే అటవీ ఫలాలు దళారుల బారిన పడకుండా నేరుగా డీఆర్ డిపోలకే గిరిజనులు తీసుకొచ్చేలా సంబంధిత జీసీసీ మేనేజర్లు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. ఆశ్రమ పాఠశాలలు, వసతి గృహాలు, గురుకులాలకు సరఫరా చేసే బియ్యం, పప్పు, నూనెలు, కాస్మోటిక్ రిజిస్టర్‌లో నమోదు చేయాలన్నారు.

నాణ్యమైన సరుకులు పంపిణీ చేయాలి

జూలూరుపాడు, జూన్ 29: అంగన్‌వాడీ కేంద్రాలకు ప్రభుత్వం నాణ్యమైన సరుకులు పంపిణీ చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి నరాటి ప్రసాద్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో శనివారం జరిగిన అంగన్‌వాడీ కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ముత్యాల విశ్వనాథం, అనుమల సాయి, భూక్యా లలిత, సునీత, రమాదేవి, స్రవంతి, సోని ఉన్నారు.

రైతుల అభిప్రాయాలను ప్రభుత్వానికి నివేదిస్తాం

జిల్లా సహకారశాఖాధికారి సయ్యద్ ఖుర్షీద్

చంద్రుగొండ, జూన్ 29: రైతుల అభిప్రాయాలను ప్రభుత్వానికి నివేదిస్తామని జిల్లా సహకారశాఖాధికారి సయ్యద్ ఖుర్షీద్ అన్నారు. శనివారం మండలంలోని గానుగపాడు సొసైటీలో ప్రభుత్వ ఆదేశాల మేరకు రైతుభరోసా పథకంపై రైతుల అభిప్రాయాలను తెలుసుకోవడానికి ప్రత్యేక మహాజన సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతుల నుంచి విడివిడిగా అభిప్రాయాలను సేకరించారు. మెజార్టీ రైతులు భూములు సాగు చేసుకుంటున్న రైతులకు మాత్రమే రైతుభరోసా పథకాన్ని ఇవ్వాలని, ప్రతి భూమికి పట్టదారు పాసు పుస్తకాలతో సంబంధం లేకుండా అన్ని రకాల భూములకు రైతుభరోసా పథకాన్ని అమలు చేయాలన్నారు. ఈ విషయాన్ని ప్రభుత్వానికి నివేదిస్తామని, కొంత మంది రైతులు మాత్రం పది , ఇరవై ఎకరాల లోపు ఉన్న రైతుల భూములకు మాత్రమే రైతుభరోసా ఇవ్వాలన్నారు. ఈ సందర్భంగా డీసీవో మాట్లాడుతూ.. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 22 సహకార సంఘాల నుంచి జులై 4వ తేదీ వరకు ప్రత్యేక మహాజన సమావేశాలు నిర్వహించి రైతుల అభిప్రాయాలను సేకరిస్తామన్నారు. శనివారం చంద్రుగొండ, అన్నపురెడ్డిపల్లి, జూలూరుపాడు, కొత్తగూడెం మండలాల్లో సమావేశాలు జరిగాయన్నారు. కార్యక్రమంలో సొసైటీ కార్యదర్శి లంకా నర్సింహారావు, చైర్మన్ చెవుల చందర్‌రావు, డీసీసీబీ మేనేజర్ ప్రసన్న, ఏఈవో శ్రీనివాస్, సొసైటీ డైరెక్టర్లు పసుపులేటి వెంకటేశ్వర్లు, గుగులోత్ రాందాసు, రైతులు పాల్గొన్నారు.

చంద్రుగొండ: మాట్లాడుతున్న జిల్లా సహకారశాఖాధికారి

చుంచుపల్లి : మాట్లాడుతున్న సొసైటీ చైర్మన్, డైరెక్టర్లు

చుంచుపల్లి, జూన్ 29: రైతు భరోసా పథకాన్ని ప్రతి రైతుకు అందించాలని కొత్తగూడెం సొసైటీ చైర్మన్ మండె వీరహన్మంతరావు అన్నారు. కొత్తగూడెం ప్రాథమిక సహకార పరపతి సంఘం కొత్తగూడెం కార్యాలయంలో జరిగిన ప్రత్యేక మహాజన సభలో ఆయన మాట్లాడారు. అనంతరం ఆదర్శ రైతులు వేల్పుల మల్లేష్, తాళ్లూరి పాపారావు, గొట్టిపాటి వెంకటేశ్వర్లును సొసైటీ తరపున సన్మానించారు.

అన్నపురెడ్డిపల్లి, జూన్ 29: పట్టదారు పాసుపుస్తకంతో సంబంధం లేకుండా సాగు చేసుకుంటున్న రైతులందరికీ ప్రభుత్వం రైతుభరోసా అమలు చేయాలని గుంపెన సొసైటీ చైర్మన్ బోయినపల్లి సుధాకర్‌రావు అన్నారు. శనివారం సొసైటీ కార్యాలయంలో రైతుభరోసా పథకంపై డీసీవో సయ్యద్ ఖుర్షీద్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో చైర్మన్ మాట్లాడారు. ఏవో అనూష, సీఈవో సున్నం వెంకటేశ్వర్లు, ఏఈవో సంధ్యరాణి, సొసైటీ డైరెక్టర్లు రామయ్య, ఆంజనేయులు పాల్గొన్నారు.

టేకులపల్లి, జూన్ 29: బేతంపూడి రైతు క్లస్టర్ సుక్కలబోడు రైతు వేదికలో రైతుల అభిప్రాయ సేకరణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు బేతంపూడి సొసైటీ చైర్మన్, డీసీసీబీ డైరెక్టర్ లక్కినేని సురేందర్‌రావు తెలిపారు. శనివారం టేకులపల్లి సొసైటీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ రైతుల వచ్చి అభిప్రాయాలను తెలపాలని కోరారు. కార్యక్రమానికి ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, భద్రాద్రి కొత్తగూడెం వ్యవసాయశాఖ అధికారులు, జిల్లా సహకార అధికారులు తదితరులు పాల్గొంటారని, రైతులు తమ అభిప్రాయాలను తెలపాలని కోరారు.

అన్నపురెడ్డిపల్లి : మాట్లాడుతున్న సొసైటీ చైర్మన్

గంజాయి పట్టివేత

పినపాక, జూన్ 29: మండలంలోని ఏడూళ్లబయ్యారం పంచాయతీ ఉప్పాక బ్రిడ్జి సమీపంలో శనివారం వాహనాల తనిఖీల్లో ఓ కారులో తరలిస్తున్న 12 ప్యాకెట్ల గంజాయిని పోలీసులు పట్టుకున్నారు. కారులో ఉన్న నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. ఈ.బయ్యారం సీఐ వెంకటప్పయ్య కథనం ప్రకారం.. ఈ.బయ్యారం పోలీసులు ఉప్పాక బ్రిడ్జి వద్ద శనివారం సాయంత్రం వాహనాల తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో అనుమానాస్పదంగా కన్పించిన టీఎస్ 26 జీవో 686 నంబర్ గల స్విఫ్ట్ డీజైన్ కారును ఆపి తనిఖీ చేశారు. అందులో 12 ప్యాకెట్ల గంజాయిని గుర్తించారు. ఆ కారులో ఉన్న జటోత్ సురేశ్, జటోత్ విజయ్, లునావత్ గణేశ్, జటోత్ భాస్కర్ అనే వ్యక్తులను అదుపులోకి తీసుకొని అరెస్ట్ చేశారు. వీరు ఆంధ్రప్రదేశ్ సీలేరు నుంచి గంజాయిని కొనుగోలు చేసి హైదరాబాద్‌కు తరలిస్తుండగా ఉప్పాక బ్రిడ్జి వద్ద తాము పట్టుకున్నట్లు సీఐ తెలిపారు. కారును సీజ్ చేశామని, వీరిని కోర్టులో హాజరుపరుచనున్నామని తెలిపారు.

గంజాయిని చూపుతున్న పోలీసులు

ఉద్యోగులు శాలరీ అకౌంట్‌ను సద్వినియోగం చేసుకోవాలి

– ఇల్లెందు ఏరియా జీఎం జాన్ ఆనంద్

ఇల్లెందు రూరల్, జూన్ 29: ఉద్యోగులు శాలరీ అకౌంట్‌ను సద్వినియోగం చేసుకోవాలని ఇల్లెందు ఏరియా జీఎం జాన్ ఆనంద్ అన్నారు. శనివారం జీఎం కార్యాలయంలో ఆయన మాట్లాడారు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలాగానే హెచ్‌డీఎఫ్‌సీ శాలరీ అకౌంట్ కలిగివున్న రెగ్యులర్ ఉద్యోగులకు, కాంట్రాక్టు ఉద్యోగులకు ప్రమాద రహిత బీమా కవరేజ్ పొడగించినట్లు తెలిపారు. ఉద్యోగి వ్యక్తిగత ప్రమాద మరణ కవరేజీ రూ.40 లక్షలు, వ్యక్తిగత ప్రమాద మరణ కవరేజి రూ.10 లక్షలు, ఉచిత శాశ్వత మొత్తం ప్రమాద వికలాంగ కవరేజ్ రూ.40 లక్షలు, ఖాతాదారుడు మరణించిన సందర్భంలో అతడిపై ఆధారపడిన పిల్లల చదువుల ప్రయోజనాల కోసం రూ.4 లక్షలు, కాంట్రాక్టు ఉద్యోగి ప్రమాద మరణ బీమా రూ.20 లక్షలు, వ్యక్తిగత ప్రమాద మరణ కవరేజ్ రూ.10 లక్షలు, ఉచిత శాశ్వత ప్రమాద వికలాంగ రక్షణ రూ.20 లక్షలు, అదే విధంగా ఖాతాదారుడు మరణిస్తే అతడి పై ఆధారపడిన పిల్లల చదువులకు రూ.4 లక్షలు హెడీఎఫ్‌సీ బ్యాంకు అందజేయడం జరుగుతుందన్నారు. ఉద్యోగులు సదావకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

మున్సిపల్ అత్యవసర సర్వసభ్య సమావేశం

మాట్లాడుతున్న చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి

కొత్తగూడెం అర్బన్, జూన్ 29: కొత్తగూడెం మున్సిపల్ కార్యాలయం సమావేశ మందిరంలో శనివారం చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి అధ్యక్షతన అత్యవసర సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. శానిటేషన్ విభాగం, శానిటేషన్ పనులు చేపట్టేందుకు అవసరమయ్యే అయ్యే పనుల నిమిత్తం రూ.23 లక్షలను పురపాలక సంఘం సాధారణ నిధుల నుంచి కేటాయించారు. మున్సిపల్ కమిషనర్ శేషాంజన్ స్వామి, వైస్ చైర్మన్ వేల్పుల దామోదర్, కౌన్సిలర్లు, కో ఆప్షన్ మెంబర్లు, మున్సిపల్ డీఈ రవికుమార్, మేనేజర్ ఎల్‌వీ సత్యనారాయణ, టీపీవో నవీన్‌కుమార్, టీపీఎస్ ప్రభాకర్, దుర్గం రాము పాల్గొన్నారు.

రామయ్యను దర్శించుకున్న ప్రముఖులు



స్వామివారి సన్నిధిలో ఏపీ హైకోర్టు న్యాయమూర్తి రవీంద్రబాబు

భద్రాచలం, జూన్ 29: భద్రాచలం సీతారామచంద్రస్వామిని ఏపీ హైకోర్టు న్యాయమూర్తి ఏవీ రవీంద్రబాబు దంపతులు, ఛత్తీస్‌ఘడ్ సీఆర్పీఎఫ్ డీఐజీ సూరజ్ పాల్ వర్మ శనివారం దర్శించుకున్నారు. వారికి ఆలయ అధికారులు స్వాగతం పలికారు. తొలుత ధ్వజస్థంభం వద్ద నమస్కరించుకొని అంతరాలయంలోని మూలవరుల వద్ద ప్రత్యేక పూజలు జరుపుకున్నారు. ఆలయ ప్రాంగణంలో ఉన్న ఉపాలయాలను సందర్శించి తీర్థ, ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం అర్చకులు ఆయనకు లక్ష్మీతాయారమ్మ వారి సన్నిధిలో వేదాశీర్వచనం, స్వామివారి ప్రసాదాలు, శేష వస్త్రాలు అందజేశారు. వారి వెంట వేద పండితులు హనుమత్ శాస్త్రి, ఆలయ సూపరింటెండెంట్లు కత్తి శ్రీనివాస్, లింగాల సాయిబాబా ఉన్నారు.

అన్నదాన పథకానికి రూ.లక్ష వితరణ

భద్రాచలం, జూన్ 29: భద్రాచలం సీతారామచంద్రస్వామి దేవస్థానం నిర్వహించే ఉచిత అన్నదాన పథకానికి ఖమ్మానికి చెందిన ఎస్ భాస్కరరావు కుటుంబ సభ్యులు రూ. లక్ష, హైదరాబాద్‌కు చెందిన ఆర్ పద్మనాభరావు, సుభద్ర దంపతులు రూ. 50వేలు శనివారం దేవస్థానం అధికారులకు విరాళంగా అందజేశారు. తొలుత వారు ధ్వజస్థంభం వద్ద నమస్కరించుకొని అంతరాలయంలోని మూలవరుల వద్ద ప్రత్యేక పూజలు జరిపారు. ఆలయ ప్రాంగణంలో ఉన్న ఉపాలయాలను సందర్శించి తీర్థ, ప్రసాదాలు స్వీకరించారు. దాతలను ఆలయ అధికారులు సత్కరించి, స్వామివారి ప్రసాదాలు అందజేశారు.

భద్రాద్రి రామయ్యకు స్వర్ణ తులసి పూజలు

భద్రాచలం, జూన్ 29: భద్రాచలం సీతారామచంద్రస్వామి దేవస్థానంలో శనివారం అంతరాలయంలోని మూలవరులకు అర్చకులు స్వర్ణ తులసి పూజలు నిర్వహించారు. తెల్లవారుజామున స్వామికి సుప్రభాతం పలికి, ఆరాధన, ఆరగింపు, సేవాకాలం, నిత్య హోమాలు, నిత్య బలిహరణం పూజలను జరిపారు. అనంతరం స్వామివారి నిత్య కల్యాణ మూర్తులను బేడా మండపానికి తీసుకొచ్చి నిత్య కల్యాణం జరిపారు. కల్యాణంలో పాల్గొన్న 49 జంటలకు స్వామివారి ప్రసాదాలు, శేష వస్త్రాలు అందజేశారు.

విశ్రాంత ఉద్యోగికి సన్మానం

రామవరం, జూన్ 29: సింగరేణి కొత్తగూడెం ఏరియాలోని రుద్రంపూర్ ఆర్‌సీవోఏ క్లబ్‌లో విశ్రాంత ఉద్యోగి పోగుల సత్యనారాయణ పదవీ విరమణ సందర్భంగా వారి దంపతులను శనివారం సన్మానించారు. టీబీజీకేఎస్ రీజినల్ సెక్రటరీ కూసన వీరభద్రం, అనిల్‌కుమార్, శివకేశవులు, మురళీ, వెంగల శ్రీనివాస్, హమీద్, గోనె రవి, నాగరాజు, సత్యనారాయణ, జయరాజు, అమెరిశెట్టి నాగేశ్వరరావు, రోహిత్ కృష్ణ, శశిధర్ తదితరులు ల్గొన్నారు.

షార్ట్ సర్క్యూట్‌తో రెస్టారెంట్ దగ్ధం

పాల్వంచ, జూన్ 29: పట్టణంలోని భద్రాచలం జాతీయ రహదారి పక్కన ఉన్న వెల్‌కం బిర్యానీ పాయింట్ శనివారం ఉదయం జరిగిన షార్ట్ సర్క్యూట్‌లో దగ్ధమైంది. తెల్లవారుజామున షాపులో నుంచి పొగలు వస్తుండడంతో స్థానికులు సదరు షాపు యజమానికి తెలియజేయగా అతను వచ్చి చూసే సరికి మంటలు పూర్తిగా అంటుకున్నాయి. ఫైర్ ఇంజన్‌కు సమాచారం ఇవ్వడంతో వచ్చి మంటలను అదుపు చేశారు. ఈ ప్రమాదంలో మొత్తం రూ.10 లక్షల ఆస్తినష్టం జరిగిందని, తనకు న్యాయం చేయాలని బాధితులు కోరారు. తహసీల్దార్ నాగరాజు, ఎస్సై, మున్సిపల్ కమిషనర్ సందర్శించి పంచనామా చేశారు.

రెండోరోజూ కొనసాగిన నాటకోత్సవం

పాల్వంచ, జూన్ 29: పాకాలపాటి కృష్ణయ్య సాంస్కృతిక కళాపీఠం ఆధ్వర్యంలో రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ హైదరాబాద్ సౌజన్యంతో రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా రెండో రోజు నాటకోత్సవాలు హుషారుగా జరిగాయి. నాటకాలు ప్రజల జీవన విధానాల్లో ఒక భాగమని, ప్రజా సమస్యలకు పరిష్కారం చూపుతాయని, వాటిని రక్షించుకోవడం మన బాధ్యత అనివక్తలు పేర్కొన్నారు. రోషయ్య చౌదరి, రాజు గౌడ్, వెంకన్న గౌడ్, బ్యాంక్ చారీ, రామకృష్ణ, దామోదర్‌రావు పాల్గొన్నారు.

అనాథ ఆశ్రమంలోని విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ

పిల్లలకు నోట్ బుక్స్, మిఠాయిలు పంపిణీ చేస్తున్న చారుగుళ్ల వెంకట నాగభూషణం దంపతులు

భద్రాచలం, జూన్ 29: పట్టణానికి చెందిన ప్రముఖ సంఘ సేవకులు, విమల ఛారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు, వాసవీ కన్యకా పరమేశ్వరీ ఆలయ గౌరవాధ్యక్షుడు చారుగుళ్ల వెంకట నాగభూషణం దంపతులు శనివారం స్థానిక కారుణ్యఅనాథ ఆశ్రమంలోని విద్యార్థులకు నోట్ బుక్స్, కందిపప్పు, స్వీట్స్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో చారుగుళ్ల విమల, ఆశ్రమం నిర్వాహకులు సునీల్ పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికుల సమ్మె విరమణ

ఇల్లెందు, జూన్ 29: మున్సిపల్ కార్మికులు మూడు రోజులుగా చేపడుతున్న సమ్మెను శనివారం విరమించారు. పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం ఎదుట ఇఫ్టూ జిల్లా కార్యదర్శి షేక్ యాకూబ్‌షావలితో కలిసి మున్సిపల్ కార్మికులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా యాకూబ్‌షావలి మాట్లాడుతూ మున్సిపల్ కౌన్సిల్ సమావేశానికి హాజరైన ఎమ్మెల్యే కోరం కనకయ్యకు కార్మికుల సమస్యలను వివరించడం జరిగిందన్నారు. స్పందించిన ఎమ్మెల్యే తక్షణమే మేడే ఏరియర్స్‌ను చెల్లించాలని మున్సిపల్ అధికారులకు ఆదేశించారన్నారు. దీంతో కార్మికులు సమ్మెను విరమించారు. సోమవారం నుండి కార్మికులు విధులకు హాజరవుతారన్నారు. దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, మల్లెల వెంకటేశ్వర్లు, గురునాథం, నాయిని కృష్ణ భారతి, మహేష్, సదా, భూలక్ష్మి, కుమార్, వెంకటేశ్వర్లు, వీరస్వామి, జలంధర్‌రెడ్డి, ఉమా, ఎల్లబాయ్, రాజమ్మ, రాజు పాల్గొన్నారు.

సంక్షిప్తం

పదవీ విరమణ పొందుతున్న జీఎం నవీన్‌కుమార్‌కు సన్మానం

కొత్తగూడెం సింగరేణి, జూన్ 29: సింగరేని ప్రధాన కార్యాలయం కాన్ఫరెన్స్ హాల్‌లో సీపీపీ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో ఆదివారం పదవీ విరమణ పొందుతున్న జీఎం ఈఅండ్‌ఎం సీహెచ్ పీఎస్ నవీన్‌కుమార్‌ను శనివారం సన్మానించి జ్ఞాపిక అందజేశారు. వెంకటేశ్వరరెడ్డి, రవికుమార్, సురేష్‌బాబు, వెంకటేశ్వరరావు, జగన్‌మోహన్‌రావు, దీక్షితులు, మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

డిప్యూటీ సూపరింటెండెంట్‌కు పదవీ విరమణ సన్మానం

రామవరం, జూన్ 29: సింగరేణి కొత్తగూడెం ఏరియా జీఎం కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో ఈ నెల 30వ తేదీన పదవీ విరమణ పొందుతున్న డిప్యూటీ సూపరింటెండెంట్ పర్సనల్ పోగుల సత్యనారాయణను శనివారం సన్మానించారు. ఏరియా జీఎం శాలెంరాజు పాల్గొని పోగుల సత్యనారాయణ దంపతులకు శాలువ కప్పి పూలమాలలు వేసి వీడ్కోలు పలికారు.

గోశాలకు ఆవులు తరలింపు

భద్రాచలం, జూన్ 29: పట్టణంలోని చర్లరోడ్డులో కేకే ప్యాలెస్ ఎదురుగా ఉన్న మొగల్ బిర్యాని సెంటర్ వెనక అక్రమంగా ఆవులను, దూడలను కోస్తున్న వారిని గమనించిన విశ్వహిందూ పరిషత్, భజరంగ్ దళ్ సభ్యులు శనివారం పట్టుకున్నారు. అక్కడ ఉన్న గోమాంసాన్ని సీజ్ చేసి వారిపై కేసు నమోదు చేశారు. గోవులను పాల్వంచ అన్నపూర్ణ గోశాలకు తరలించారు.

3న బీఆర్ఎస్ నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం

భద్రాచలం, జూన్ 29: దుమ్ముగూడెం మండలంలోని గంగోలు గ్రామంలో గల వీవీఆర్ ఫంక్షన్ హాల్లో జులై 3న జరిగే బీఆర్ఎస్ నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశాన్ని జయప్రదం చేయాలని, నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు, ఉద్యమ నాయకులకు కావాలని భద్రాచలం నియోజకవర్గ సమన్వయ కమిటీ సభ్యుడు రావులపల్లి రాంప్రసాద్ శనివారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. సమావేశానికి బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు, ఎంపీ వద్దిరాజు, మాజీ ఎంపీ మాలోత్ కవిత, ఎమ్మెల్సీ తాతా మధు పాల్గొంటారన్నారు.

మాంసం వ్యర్థాల తరలింపు వేలానికి పోటీ

పాల్వంచ, జూన్ 29: పట్టణంలో ఉత్పన్నమవుతున్న మాంసం వ్యర్థాల తరలింపునకు నిర్వహించిన వేలంలో కాంట్రాక్టర్లు పోటీపోటాగా జరిగింది. శనివారం మున్సిపల్ కార్యాలయంలోని కమిషనర్ ఛాంబర్‌లో కమిషనర్ స్వామి ఆధ్వర్యంలో నిర్వహించిన బహిరంగ వేలానికి నలుగురు కాంట్రాక్టర్లు హాజరయ్యారు. నిబంధనలు సక్రమంగా పాటించకపోవడంతో ఇద్దరిని తిరస్కరించారు. కాగా మిగిలిన ఇద్దరు వేలంలో పోటీ పడ్డారు. వారిలో పశ్చిమగోదావరికి చెందిన ఏఆర్ ఫిష్ ప్రాడక్ట్స్‌కు చెందిన గుత్తేదారు రూ.23 లక్షల 5 వేలకు మాంసం వ్యర్థాల తరలింపు పాటను దక్కించుకున్నారు.

ఆయిల్‌పాం రైతు సమస్యలను పరిష్కరించాలి

అశ్వారావుపేట, జూన్ 29: ఆయిల్‌పాం సాగుకు టీఎస్ ఆయిల్‌ఫెడ్ పూర్తి తోడ్పాటునివ్వాలని తెలంగాణ ఆయిల్‌ఫెడ్ అశ్వారావుపేట జోన్ ఆయిల్‌పాం గ్రోవర్స్ సొసైటీ అధ్యక్ష, కార్యదర్శులు తుంబూరు మహేశ్వర్‌రెడ్డి, కొక్కెరపాటి పుల్లయ్యలు సంస్థ ఎండీ యాస్మిన్ బాషాను కోరారు. శనివారం హైదరాబాద్‌లో ఎండీని కలిసి సమస్యలతో కూడిన వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు విలేకరులతో మాట్లాడుతూ ఆయిల్‌పాం రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఎండీ యాస్మిన్ బాషా సానుకూలంగా స్పందించి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని తెలిపారు.

క్రీడా పాఠశాలలో ప్రవేశాల కోసం ఎంపికలు

కొత్తగూడెం టౌన్, జూన్ 29: క్రీడా పాఠశాలలో ప్రవేశాల కోసం జూలై 2వ తేదీన స్థానిక ప్రకాశం స్టేడియంలో జిల్లా స్థాయి ఎంపికలు నిర్వహించనున్నట్లు జిల్లా యువజన క్రీడల అధికారి సంజీవరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా స్థాయి ఎంపికలకు హాజరయ్యే బాలబాలికలు మండల స్థాయిలో ఎంపికైన వారు మాత్రమే రావాలని, ఉదయం 8 గంటల కల్లా ప్రకాశం స్టేడియానికి చేరుకోవాలన్నారు. ఆధార్ కార్డు, ఇతరత్రా అన్ని సర్టిఫికెట్లు, 10 ఫొటోలు తమ వెంట తెచ్చుకోవాలని కోరారు.

సింగరేణికి బొగ్గుబావులు వచ్చేలా చూడాలి

కొత్తగూడెం సింగరేణి, జూన్ 29: కేంద్ర ప్రభుత్వం ఈ నెల 21న దేశవ్యాప్తంగా 61 బొగ్గు బావులను వేలం వేస్తూ ప్రక్రియ ప్రారంభించిన నేపథ్యంలో సింగరేణికి శ్రావణపల్లి బ్లాక్ కేటాయించే విధంగా ఒత్తిడి తీసుకురావాలని సింగరేని సీఎండీ బలరాంను సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మందా నరసింహారావు, భూపాలవ, బాలాజీ, రాములు, రవి, సుధాకర్ కోరారు. వారు సీఎండీని కలిసి వినతిపత్రాన్ని అందించారు.

పాఠశాల ఉన్నతికి కృషి చేయాలి

అశ్వారావుపేట టౌన్, జూన్ 29: ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి, విద్యార్థుల ఉన్నతికి తనవంతు సాయాన్ని పూర్వ విద్యార్థులు అందించాల్సిన కనీస బాధ్యత ఉన్నదని పూర్వ విద్యార్థి బడిపాటి సత్యనారాయణ సూచించారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1978లో పదో తరగతి చదువుకున్న సత్యనారాయణ హైదరాబాదులోని ఎన్ఎఫ్‌సీ ఉద్యోగం చేస్తూ పదవీ విరమణ చెందారు. ఇటీవల అశ్వారావుపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల పదో తరగతి ఫలితాల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులు ఎన్ సాయిదీపికకు రూ.5 వేలు, మునిరిషి, చంద్రకళకు రూ. 4.5 వేలు, తేజశ్వినికి రూ. 3వేలు శనివారం అందజేశారు.

పంచాయతీ కార్యాలయాన్ని సందర్శించిన డీఎల్‌పీవో



రికార్డులను పరిశీలిస్తున్న డీఎల్‌పీవో వైటీటీవి రమణారావు

అశ్వారావుపేట టౌన్, జూన్ 29: మేజర్ పంచాయతీ కార్యాలయంలో డీఎల్‌పీవో రమణారావు శనివారం సందర్శించి రికార్డులను పరిశీలించారు. ఇటీవల కొత్తగూడెం డీఎల్‌పీవోగా బాధ్యతలు చేపట్టిన ఆయన అశ్వారావుపేట మేజర్‌పంచాయతీ ప్రత్యేక అధికారిగా కూడా బాధ్యతలు తీసుకున్నారు. పరిపాలన పారదర్శకంగా సాగేలా చూడాలని సిబ్బందికి సూచించారు. ఈవో హరి కృష్ణ ఉన్నారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds

CHANGE OF NAME

★I, AYLURI NAGAMANI, CHANGED MY NAME AS AYULURI NAGAMANI W/O. AYULURI CHINNABASVI REDDY, R/O. H NO.7-57, KURNAVALLI, TALLADA, KHAMMAM DIST- 507167 KMM

CERTIFICATE MISSING

I, Yathakula Charanteja, S/o. Malsoor, R/O: Mohamadhapuram Village, Thirumalayapalem Mandal, Khammam Dist. I lost my Original Transfer Certificate (Adm.No. :1928) while travelling to Dhammapet TSWRS Jr.College to Khammam by Bus. Those who found it please inform to below number.
Cell :9959857795

WANTED

★Corel Draw Photo Shop Designer M/F Sal: 20K, Office Clerk Female Calculation & Receptionist Sal: 15K, 2 No's Marketing Executives (Male) Sal: 18K. Near RTC X-Road, Pillar No. 34 & 35. 9849003504.
NT-97639-All

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

केनरा बैंक కెనరా బ్యాంక్ (భారత ప్రభుత్వ రంగ సంస్థ) Syndicate

ప్రాంతీయ కార్యాలయం, హైదరాబాద్ నార్త్
రికవరీ సెక్షన్, హైదరాబాద్, 1వ అంతస్తు, శాంతి థియేటర్ ఎదురుగా, నారాయణగూడ, హైదరాబాద్-500 029.

ఇ–వేలం–అమ్మకం ప్రకటన

ఇ-వేలం తేది & సమయం: 31-07-2024 & ఉ॥ 11.30 గం. నుండి మ॥ 12.30 గం.
బయానా దాఖలుకు చివరి తేది: 29-07-2024, సా॥ 5.00 గం.

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) 9(1) నిబంధనతో చదువబడే సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కోసం ఇ–వేలం అమ్మకం ప్రకటన. సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా పెట్టిన/చార్జ్ చేయబడిన దిగువ తెలి